సాక్షి చిత్తూరు

మంగళవారం ၊ 7 ၊ మే ၊ 2024



ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టండి

సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని మంత్రి ఆర్కే రోజా పిలుపునిచ్చారు. - 8లో



10,987 ఓట్ల పోలింగ్

జిల్లాలో రెండో రోజు సోమవారం 10,987 పోస్టల్ బ్యాలెట్‌లను ఉద్యోగులు వినియోగించుకున్నారు. - 8లో



వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో సోమవారం భారీగా చేరారు. - 8లో

న్యూస్‌రీల్

జగనన్నతోనే ఆర్టీసీ అభివృద్ధి



కరపత్రాలు విడుదల చేస్తున్న రాజారెడ్డి

పుంగనూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆర్టీసీ అభివృద్ధి జరిగిందని సంస్థ డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కరపత్రాలు విడుదల చేశారు. రాజారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి , కార్మికులను ఆదుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రాష్ట్ర పోలీస్ అబ్జర్వర్‌కు స్వాగతం



దీపక్‌మిశ్రాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్: సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా సోమవారం చిత్తూరుకు విచ్చేశారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షణ్మోహన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఎన్నికల కోసం చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ అబ్జర్వర్లు కైలాష్, శంకర్‌ప్రసాద్‌వర్మ పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టిక్కెట్లు లేని వారికి 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు ఉంటే 2 గంటల్లో దర్శనమవుతోంది.

నవీన సొబగుల నగరి

- ఊరూరా అభివృద్ధి వెలుగులు
- ఇంటింటా సంక్షేమ ఫలాలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
- మంచి చేసిన వారికే అండగా ఉంటామంటున్న ప్రజలు

నవరత్న వెలుగులు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి.. గతంతో పోలిస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.. సంక్షేమ పథకాల అమలుపై అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయి.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.. ఇదే క్రమంలో తమ పాలకుడిని ఎన్నుకోవడంలోనూ క్లారిటీగా ఉన్నాయి.. మేలు చేసేవారికే మద్దతు ఇస్తామని స్పష్టంగా చెబుతున్నాయి.. సోమవారం నగరి నియోజకవర్గంలో 'సాక్షి' బృందం నిర్వహించిన విలేజ్ విజిట్‌లో ప్రజల నుంచి ఇవే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ మేరకు చేపట్టిన రోడ్ షో ముందుగా విజయపురం మండలం నుంచి ప్రారంభమైంది. అనంతరం నింద్ర..నగరి మండలం .. పట్టణం..పుత్తూరు మండలం.. పట్టణం మీదుగా వడమాలపేట మండలం అప్పలాయిగుంట వరకు కొనసాగింది. ఈ క్రమంలో రైతులు.. వ్యవసాయ కూలీలు..విద్యార్థుల తల్లిదండ్రులు.. మహిళలు.. కార్మికులు.. చిరు వ్యాపారులను పలకరించింది. వారి మనసులో మాటను రాబట్టింది.

– నగరి

గుడ్‌మార్నింగ్!



మాధవరంలోని ఐటీఐ కళాశాల

విజయపురం మండలంలో

మండలంలోని మాధవరం పంచాయతీ ఈ ఐదేళ్లలో అద్భుతంగా అభివృద్ధి చెందింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంజూరు చేసిన ఐటీఐకు ఇన్నేళ్లుగా శాశ్వతం భవనం లేదు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం రూ.6కోట్లతో నూతన భవనం నిర్మించింది. మండలంలో ఒకప్పుడు రాకపోకలకు నానా అవస్థలు పడేవాళ్లు. ఇప్పుడు అన్ని ఊర్లకు రహదారి సౌకర్యం వచ్చింది.

రూపురేఖలే మారిపోయాయి



ఒకప్పుడు మా పిల్లలు ఐటీఐ చదువుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఇక్కడే రూ. 6కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఐటీఐ నిర్మించారు. ఇది ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఎందుకంటే మాది మారుమూల గ్రామం. ఇక్కడ ఇంత పెద్ద కళాశాల నిర్మించారు. మా గ్రామంలో పాఠశాలను నాడు–నేడు కింద అద్భుతంగా తీర్చిదిద్దారు. మాకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయి. ఈ ఎన్నికల్లో హామీలు నెరవేర్చే నాయకుడికే పట్టం కట్టాలని నిర్ణయించుకున్నాం. – శామువేల్, మాధవరం



నగరిలోని అర్బన్ హెల్త్ సెంటర్

నగరి మున్సిపాలిటీలో..

నగరి మున్సిపాలిటీని రెవెన్యూ డివిజన్‌గా మార్చడంతో అభివృద్ధి పథంలో పయనిస్తోంది. ఆర్డీఓ, ఆర్టీఓ, డీఎస్పీ కార్యాలయాలు ఇక్కడే ఏర్పాటయ్యాయి. పిల్లల కోసం ఏర్పాటు చేసిన పార్కు ఆకట్టుకుంటోంది. ఏరియా ఆస్పత్రి, అర్బన్ హెల్త్ సెంటర్లలో మెరుగైన వైద్యం అందుతోంది. టవర్ క్లాక్ సెంటర్ అద్భుతంగా సిద్ధమైంది.

సక్రమంగా సంక్షేమ పథకాలు



నగరిని చక్కగా అభివృద్ధి చేశారు. మాకు సకాలంలో సక్రమంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాయి. రెవెన్యూ డివిజన్‌గా నగరి మారుతుందని అసలు కలలో కూడా అనుకోలేదు. దీంతో ప్రభుత్వం సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయి. మంత్రి రోజా సైతం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మా బాగోగులు చూసుకుంటున్నారు. ఇలా ఏ ప్రభుత్వంలోనూ మాకు మేలు జరగలేదు. ఎవరైనా మంచి చేసే వారి వెనుకే నడుస్తారు. – మాలతి, నగరి



పుత్తూరులోని డాక్టర్ వైఎస్సార్ పార్కు

పుత్తూరు పట్టణంలో..

ఒకప్పుడు విరిగిన ఎముకల కట్టుకు చిహ్నంగా ఉన్న పుత్తూరు నేడు పలు అంశాల్లో గుర్తింపు సాధించింది. ఆహ్లాదకరంగా కనిపించే మున్సిపల్ పార్కు ఆకట్టుకుంటోంది. ముస్లింల కోసం నిర్మించిన షాదీమహల్ అబ్బురపరుస్తోంది. నూతన మున్సిపాలిటీ, పాలిటెక్నిక్ భవనాలు, మహిళా మార్టు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు పుత్తూరుకు వన్నె తెచ్చాయి.

మంచి చేసేవాళ్లకే..



పుత్తూరులో పార్కు ఉంటే బావుంటుందనేది ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నం.. అది నేడు సాకారమైంది. ఈ పార్క్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. పిల్లల ఆటపాటలు, ప్రజలు ఒకరినొకరు కలుసుకోవడం ఇదో కొత్త ప్రపంచం. ప్రతి రోజు ఇక్కడే వాకింగ్ చేస్తా. ఇది గాక ఆలయాలను సైతం అభివృద్ధి చేశారు. పాలిటెక్నిక్‌కు నూతన భవనం, పురపాలక పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు నిర్మించారు. మంచి చేసినవాళ్లకే మా మద్దతు. – గజేంద్ర, పుత్తూరు

నింద్ర మండలంలో..

మండలంలోని ఆరూరు గ్రామంలో ఉన్నత పాఠశాలను నాడు–నేడు కింద ఆధునికీకరించారు. సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ నిర్మించారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించారు. గ్రామస్తులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా సకల సదుపాయాలు కల్పించారు.



ఆరూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల

సకల వసతులు కల్పించారు



మా గ్రామంలో ఒకప్పుడు ఎలాంటి వసతులు ఉండేవి కావు. నేడు అన్ని సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చింది. శిథిలావస్థలోని పాఠశాల ఇప్పుడు కార్పొరేట్ స్థాయికి మారింది. ఇక్కడే రైతులు ఎరువులు కొనుక్కుంటున్నారు. వైద్యం అందుబాటులో ఉంది. మా మండలంలోని ఎంఎస్‌పీఎం పురంలో గార్మెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పారు. పలువురు మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. మాకు మంచి చేసిన వారికే మేము మద్దతుగా ఉంటాం.

– వరదరాజులు, ఆరూరు

వడమాలపేట మండలంలో..

వడమాలపేట మండలంలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాయి. నూతనంగా రోడ్లు నిర్మించారు. అప్పలాయిగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన టీటీడీ కల్యాణ మండపం అద్భుతంగా ఉంది.



అప్పలాయగుంటలో నిర్మించిన టీటీడీ కల్యాణ మండపం

అభివృద్ధి భేష్



మండలంలో అభివృద్ధి పనులు భేష్. ముఖ్యంగా అప్పలాయిగుంటలో రూ.4కోట్లతో నిర్మించిన కల్యాణమండపం ఎంతో ఉపయోగకరంగా ఉంది. పేదలు తక్కువ ఖర్చుతో వివాహాది శుభకార్యాలు జరుపుకునేందుక వెసులుబాటు వచ్చింది. పార్టీలతో ప్రమేయం లేకుండా సంక్షేమం అందుతోంది. అందుకే ఇది చేస్తా.. అది చేస్తా అని ఏమార్చే వారికి కాకుండా, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వారి వెంటే ఉంటాం. – శేషాద్రిరెడ్డి, అప్పలాయిగుంట

పెద్దిరెడ్డి వెంటే పయనం

- వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం
- సమష్టిగా పనిచేస్తాం
- అఖండ మెజారిటీ తీసుకువస్తాం
- బలిజల సంఘటిత ప్రమాణం



మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో ప్రమాణం చేస్తున్న బలిజ కులస్తులు

పుంగనూరు : పుంగనూరు నియోజకవర్గంలోని బలిజ సామాజిక వర్గం సంఘటితమైంది. తమ అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలకు ఫ్యాను గుర్తుకే ఓట్లు వేస్తామని, అందరితో వేయిస్తామని ముక్తకంఠంతో ప్రమాణం చేసింది. సోమవారం పట్టణంలో మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డిని రాష్ట్ర జానపదకళల సంస్థ అధ్యక్షుడు కొండవీటి నాగముని, నాగభూషణం, నాగేంద్ర, బలిజ సంఘ నేతలు నానబాల గణేష్, పూలత్యాగరాజు, రాయలజగదీష్, తుంగామంజునాథ్ , సుబ్రమణ్యం కలిశారు. బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశానికి తీసుకెళ్లారు. సంఘం అధ్యక్షుడు నాన బాలగణేష్ మాట్లాడుతూ బలిజల కోసం మంత్రి పెద్దిరెడ్డి విశేషంగా కృషి చేశారన్నారు. కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేశారని, భీమగానిపల్లె వద్ద శ్రీకృష్ణదేవ రాయ సర్కిల్ ఏర్పాటు చేశారని, బలిజల హాస్టల్‌కు స్థలం అందించారని వివరించారు. మంత్రి పెద్దిరెడ్డి సహకారంపై బలిజలందరూ సంతృప్తిగా ఉన్నామన్నారు. ఎన్నికల్లో బలిజలు ఐకమత్యంతో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికే ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు వారి కులదైవం సాక్షిగా ప్రమాణాలు చేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ బలిజ కులస్తులను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వారిని రాజకీయంగా , ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. సమావేశంలో బలిజ కులస్తులు సీడీ కృష్ణప్ప, నాన బాలమణి, సుబ్రమణ్యం, నటరాజా, రామచంద్ర, కేశవమూర్తి, ప్రభాకర్, ఆదినారాయణ, ఎస్వీటీ కిషోర్, సోము, రెడ్డెమ్మ, సుబ్బరాయప్ప, రవి, గోపి, సాగర్, సురేష్, రామకృష్ణ, భారతి, మురళి, కొండవీటి నరేష్, మాధురి పాల్గొన్నారు.


రఘుపతి సేవలు మరువలేం



రఘుపతి నాయుడు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

చౌడేపల్లె : వైఎస్సార్‌సీపీకి నిస్వార్థంగా చిత్తశుద్ధితో పనిచేసిన రఘుపతినాయుడు సేవలు మరువలేమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. టీడీపీ గూండాల దాడిలో కన్నుమూసిన రఘుపతినాయుడు భౌతికకాయానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఈమేరకు బోయకొండ క్రాస్ వద్ద రఘుపతి నివాసానికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ దిగువపల్లె పంచాయతీలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి రఘుపతి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రఘుపతి కుటుంబసభ్యులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పచ్చమూకల రాళ్లదాడిలో తీవ్రంగా గాయపడిన మోహన్‌తోపాటు లడ్డూరమణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజరెడ్డి, మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, వైస్ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, నేతలు మిద్దింటి కిషోర్‌బాబు, రాజేష్, రమేష్ బాబు, చిన్నప్ప, గిరిబాబు, తిమ్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి



కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులతో మాట్లాడుతున్న పరిశీలకుడు దీప్‌మిశ్రా

చిత్తూరు అర్బన్: ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని.. అలాంటి పరిస్థితిని యంత్రాంగం కల్పించాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు, విశ్రాంత డీజీపీ దీపక్‌మిశ్రా ఆదేశించారు. సోమవారం చిత్తూరులోని పోలీసు అతిథిగృహంలో కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ మణికంఠ, పరిశీలకులు షాదిక్ ఆలం, కైలాష్ వాఖండే, శంకర్ ప్రసాద్‌శర్మ, శ్రీనివాస్ కన్నా, రోహన్ ఠాకూర్‌తో కలిసి పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. దీపక్ మిశ్రా మాట్లాడుతూ అధికారులు విధుల్లో పారదర్శకంగా ఉండాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో 24 గంటలపాటు నిఘా ఉంచాలన్నారు. అక్రమ మద్యం, నగదు పంపిణీని పూర్తిగా నివారించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున తీసుకుంటున్న చర్యలు, గతంకంటే ఈసారి పోలింగ్ శాతం పెరగడానికి చేపట్టిన ప్రణాళికలు వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. సామాన్యులు సైతం ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగంచుకునేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. పలువురు డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.



మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

సాక్షి ఈ తరహా ప్రకటనలపై డిస్కౌంట్ కూడా కలదు

SAKSHI

99122 20586, 97054 44179

Mail id: tptadvtsakshi@gmail.com

దహనక్రియలు



గౌ॥ శ్రీ మహాసముద్రం నరసింహారెడ్డి గారు

మరణం: 05.05.2024

ఉన్నతమైన విలువలతో సాగిన మీ జీవన ప్రస్థానం మా అందరికీ ఆదర్శం

రాజకీయ కురువృద్ధులు, ఎందరికో ఆదర్శనీయులు

గౌ॥ శ్రీ మహాసముద్రం నరసింహారెడ్డి గారు

05.05.2024వ తేది ఆదివారం స్వర్గలోక ప్రాప్తి చెందారు.
పార్థివ దేహం అభిమానుల సందర్శనార్థం బుధవారం ఉదయం నుండి పులికల్లు వారి స్వగృహము నందు ఉంచబడును. బుధవారం 08.05.2024 మధ్యాహ్నం 2.00 గంటలకు పులికల్లు స్వగ్రామములో (పెనుమూరు మండలం) అంత్యక్రియలు నిర్వహించబడునని తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో.....

భార్య : యం. ప్రమీలమ్మ EX. MPP., EX. ZPTC, పెనుమూరు
చెల్లెలు : బి. సరస్వతి, ఏ. అన్నపూర్ణ
తమ్ముళ్ళు : యం. రాజేంద్రరెడ్డి, యం. జ్ఞానేంద్రరెడ్డి, EX.MP., యం. చంద్రశేఖర్‌రెడ్డి
కుమారులు : యం. దయాసాగర్ రెడ్డి, యం.కిరణ్‌కుమార్ రెడ్డి
మనవళ్ళు: డా॥ప్రజిత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, డా॥జయదీప్ రెడ్డి, సుజయ్ రెడ్డి
యం. ప్రతాప్ రెడ్డి & బ్రదర్స్ (గుంటిపల్లి)
మరియు కుటుంబసభ్యులు అంత్యక్రియలు : 08.05.2024

క్లుప్తంగా

ఆరణిని అనర్హుడిగా ప్రకటించండి


వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు దొరబాబు

తిరుపతి లీగల్: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులును అనర్హుడిగా ప్రకటించాలని అధికారులకు ఫిర్యాదుచేసినట్టు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు) తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత శుక్రవారం నిబంధనలు ఉల్లంఘించి తిరుపతిలోని మదీనా మసీదులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జనసేన కార్యకర్తలపై చర్యలకు ఆదేశించాలని, ఇందుకు ప్రోత్సహించి, ప్రేరేపించిన ఆ పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును ఎన్నికల్లో పోటీనుంచి తప్పించి అనర్హుడిగా ప్రకటించాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు దొరబాబు వెల్లడించారు. ఆరణి శ్రీనివాసులు చేస్తున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలు రోజు రోజుకీ శ్రుతి మించుతున్నాయని దొరబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈమేరకు తాను తిరుపతి శాసనసభ రిటర్నింగ్ అధికారి , జిల్లా ఎన్నికల అధికారికి, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు.



కత్తితో నరికి చంపుతారంట

ఆదిమూలం కుమారుడు సుమన్ తమను బెదిరిస్తున్నారంటూ టీడీపీ నేతలు కొందరు వీడియో ద్వారా మీడియాకు సమాచారం ఇచ్చారు. ఆదిమూలం అభ్యర్థిత్వం తమకు ఇష్టం లేక మౌనంగా ఉంటే.. తమను వేధింపులకు గురిచేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిమూలం కుమారుడు సుమన్ తమను కత్తితో నరికి చంపుతానంటూ బెదిరిస్తున్నారని వీడియో విడుదల చేశారు. టీడీపీ నేతలు విడుదల చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉంటే.. మాజీ ఎమ్మెల్యే హేమలతను చులకన చేస్తూ మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. మాజీ ఎమ్మెల్యేకి ఓటు బ్యాంకింగ్ లేదని, ఇప్పుడు ఆమెను చూసి ఎవ్వరూ ఓటేసే పరిస్థితి లేదని హేమలత అనుచరులకు ఫోన్లు చేసినట్లు సత్యవేడులో టీడీపీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఆమెకు ఓట్లు లేవని, హేమలత వచ్చినా తనకు ఏ మాత్రం ప్రయోజనం ఉండదని అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. అదేవిధంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ మునిరామయ్య పైన కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి తన అనుచరుల వద్ద అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. 'వాళ్లను చూసి ఎవడు ఓట్లు వేస్తాడయ్యా.. మా కుటుంబాన్ని చూసే ఓట్లేస్తారు. వాళ్లు సపోర్ట్ చేసినా చెయ్యకపోయినా నాకు వచ్చే ఇబ్బంది ఏమీ లేదు' అని స్పష్టం చేసినట్లు శ్రీకాళహస్తిలో టీడీపీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

నిన్ను నమ్మం బాబూ!

- కూటమి మేనిఫెస్టోతో ఉద్యోగుల్లో ఆందోళన
- అభ్యర్థులకు షాక్ ఇస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళి
- ఆ భయంతో పల్లెల్లో ఓటర్లపై టీడీపీ నేతల ఫోకస్.. ప్రలోభాల ఎర
- వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అధికారులే లక్ష్యంగా కవ్వింపు చర్యలు
- సత్యవేడులో ఆదిమూలాన్ని నమ్మని టీడీపీ శ్రేణులు.. కొడుకు వార్నింగ్
- మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ, హేమలత, మునిరామయ్యపై అభ్యర్థుల ఆగ్రహం

కూటమి మేనిఫెస్టోతో ఉద్యోగుల్లో మార్పు కనిపించింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. రెండు రోజులుగా సాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఉద్యోగులంతా వైఎస్సార్‌సీపీకి పూర్తి మద్దతు తెలియజేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 38,870 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉంటే ఇందులో మొదటి రోజే భారీగా ఓటింగ్ నమోదైంది. ఇందులో ఎక్కువ శాతం ఓటర్లు వైఎస్సార్‌సీపీకే మొగ్గుచూపినట్లు చర్చ జరుగుతోంది.

సాక్షి, తిరుపతి: అలవికాని హామీలతో చంద్రబాబు జనాల్ని బురిడీ కొట్టించాలని చూస్తున్నారని ఉద్యోగులు నిర్ణయానికి వచ్చినట్లు ఓటింగ్ సరళిని చూస్తే అర్థం అవుతోంది. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని అమలు చేయాలంటే తమ జీతాల్లో కోత తప్పదని భావించి ఉద్యోగులు తమ ఓట్లను గంపగుత్తుగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు వేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కి చమటలు పట్టిస్తోంది. ఉద్యోగులంతా తమకు మద్దతుగా నిలుస్తారు అనుకుంటే.. మొత్తం వ్యతిరేకమయ్యారని తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు కూటమి శ్రేణులు చర్చించుకుంటున్నారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరుతో ప్రవేశపెట్టిన పథకాల అమలు సాధ్యం కానివని ఉద్యోగులు తేల్చేశారు. వీటిని అమలు చేయాలంటే ఏడాదికి రూ.3 లక్షల కోట్లు అవసరం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్న మాట. మొన్నటి వరకు చంద్రబాబు అండ్ కో చేసిన ప్రచారం (ఏపీ శ్రీలంక అవుతుంది) నిజం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.

ఓట్ల కొనుగోళ్లపై కూటమి ఫోకస్

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్‌లో అనుకూలంగా లేకపోవడంతో కూటమి అభ్యర్థులు షాక్‌కు గురయ్యారు. దీంతో పల్లెలు, పట్టణాలు, నగరాల్లోని ఓటర్ల కొనుగోలుపై దృష్టి సారించారు. తిరుపతి నగరంలో కూటమి అభ్యర్థి తాను అక్రమంగా సంపాదించిన సొమ్ముతో కొందరు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినట్లు ప్రచారం జరుగుతోంది. నగరంలో ఇద్దరు కార్పొరేటర్లను భారీగా నగదు, బంగారం ఆభరణాలు ఇచ్చి కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మరికొందరు కార్పొరేటర్ల కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఇక పోతే ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా ఉండేందుకు కొందరు అధికారులను రోజూ మద్యం బార్లకు తీసుకెళ్లి బేరసారాలు ఆడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మద్యం బార్లలో కుదిరిన బేరంతో కొందరు అధికారులు నగదు, బంగారు ఆభరణాలు తీసుకొస్తుండగా తోటి సిబ్బంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే.. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో బొజ్జల అనుచరులు వాట్సాప్ కాల్ చేసి బెదిరింపులకు గురిచేస్తున్నారు. కుటుంబ యజమాని ఫోన్ తియ్యకపోతే.. ఆ గ్రామాల్లో ఉన్న అనుచరుల ద్వారా బంధువులపై ఒత్తిళ్లు చేస్తున్నారు. ఇది ఒక్క శ్రీకాళహస్తిలోనే కాదు.. కుప్పం నుంచి గూడూరు వరకు నిత్యం గ్రామాల్లో జరుగుతున్న తంతు. కూటమి అభ్యర్థుల మాట వినకపోతే వారితో గొడవలకు దిగి ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో చిచ్చుపెడుతున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

S.R.Defence Academy, Tirupati
PRO's, PET, Ex.Army, Tele Callers
Attractive Salary
9000852892

ఉద్యోగ అవకాశం
శ్రీకాళహస్తి YASHWANTH REDDY HILLSలో పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ కావలెను.
కంప్యూటర్ ఆపరేటర్ (F) – 2
అకౌంటెంట్ (F) – 2
రిసెప్షనిస్ట్ (Good Looking)(F) – 1
సైట్ ఇంజినీర్ (M) –2
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) –6
సంప్రదించండి : చేరి వారి మండపము ప్రక్కన, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఎదురుగా, శ్రీకాళహస్తి
Cell : 90633 66624

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన పూల భాస్కర్ దంపతులు


రాజువేలురెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి రోజా

పుంగనూరు : జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. అందులో భాగంగా సోమవారం పుంగనూరులో కాపు సంఘ నాయకుడు పూలభాస్కర్ , ఆయన సతీమణి పార్టీలో చేరారు. వీరికి మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత, కో–ఆప్షన్ మెంబర్ తుంగా మంజునాథ్, నాయకులు ఉమాదేవి, యుగంధర్ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన రాజువేలురెడ్డి

నిండ్ర: మండలంలోని కోప్పేడు గ్రామానికి చెందిన మాజీ మంత్రి చెంగారెడ్డి అన్న కుమారుడు రాజువేలురెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి రోజా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ దీప, నాయకులు బాబు రెడ్డి, వేణురాజు, అనిల్, చెంచమ్మ, రామచంద్రరెడ్డి, రామచంద్రయ్య, వీరయ్య పాల్గొన్నారు.

మభ్యపెట్టి తీసుకెళ్లారు.. ఇమడలేక వచ్చేశారు

నగరి : వైఎస్సార్‌సీపీ నేతలను టీడీపీకి చెందిన కొందరు పలు రకాలుగా మభ్యపెట్టి తమ పార్టీలోకి తీసుకెళ్లేందుకు యతిస్తున్నారు. అయితే అక్కడకు వెళ్లినవారు


తవణంపల్లె : టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

వెంటనే వాస్తవ పరిస్థితిని తెలుసుకొని మళ్లీ సొంత గూటికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల నగరి మండలం మిట్టపాళానికి చెందిన నేతలు సోమవారం మళ్లీ పార్టీలోకి వచ్చేశారు. వీరికి మంత్రి రోజా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పలమనేరులో వలసల వెల్లువ

పలమనేరు : నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెంగరగుంట పంచాయతీకి చెందిన 14మంది యువకులు, పలమనేరు చెందిన రఘు, విశ్రాంత ఉద్యోగి శ్రీధర్, టి.వడ్డూరుకు చెందిన ఏడుగురు నేతలు, గంగవరం మండలం తాళ్లపల్లెకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి, పెద్దపంజాణికి చెందిన సుబ్రమణ్యం, మరో 20 కుటుంబాలు, మాడికి చెందిన టీడీపీ జిల్లా మైనారిటీసంఘం అధ్యక్షుడు జాకీర్‌బాషా, పత్తికొండ పంచాయతీ గోవిందశెట్టిపల్లెకు చెందిన ఆరు కుటుంబాలు, వి.కోట మండలం బండపల్లెకు చెందిన జనార్దన్, పలమనేరు మండలం మొరం గ్రామానికి చెందిన రమేష్ తదితరులు ఉన్నారు.

పార్టీలోకి వాల్మీకి సంఘం నేత

శాంతిపురం : మండలంలోని మఠం పంచాయతీ సంతూరు గ్రామంలో టీడీపీకి చెందిన వాల్మీకి సంఘం నేత కావలి ఆనందప్పనాయుడు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పెద్దన్న, మురళి, చంద్రప్ప, గణేష్, కృష్ణ, రవి పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండలంలోని టీడీపీకి చెందిన తొడతర దళితులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ మండల ఇన్‌చార్జి జి.ప్రకాష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందరరాయల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేత మధుసూదన్‌రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.


నగరి : సొంత గూటికి చేరుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు


ఆనందప్పకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే భరత్




టీడీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టండి


ఎన్నికల ప్రచారంలో మంత్రి రోజా, ఎంపీ రెడ్డెప్ప

నిండ్ర : వివక్ష లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌కే రోజా పిలుపునిచ్చారు. సోమవారం నిండ్ర మండలం శ్రీరాంపురం, కావనూరు, నిండ్ర, చవరంబాకం, కేఆర్ పురంలో ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. మంత్రి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలిచిన తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అలాగే ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఓటేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, జిల్లా కార్యదర్శి మేరీ, నగరి నియోజకవర్గ పరిశీలకుడు మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, కో–ఆప్షన్ సభ్యుడు అనిల్, సర్పంచ్ బాబురెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, నేతలు గౌరి, దామోదరం, చంద్రబాబు, బసవయ్య, దినకర్, సుబ్రమణ్యం యాదవ్, శివలింగాచ్చారి, సంపత్ పాల్గొన్నారు.

రెండో రోజు 10,987 ఓట్ల పోలింగ్


చిత్తూరులో ఓటేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గాల్లో సోమవారం రెండోరోజు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించారు. జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాల్లో ఓట్లు ఉన్న ఉద్యోగులు కలెక్టరేట్‌లో ఏర్పా టు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్లను ఉద్యోగులు సద్వినియోగం చేసుకున్నారు. కలెక్టరేట్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్, పీవీకేఎస్ కేంద్రాన్ని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు పర్యవేక్షించారు. సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసుకునే అవకాశం కల్పించారు. మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వీస్ ఓట్ల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా సాగింది. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి ప్రజాప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

ఇక వేయాల్సింది 953 మందే..

జిల్లాలో ఇక సర్వీస్ ఓట్లను వినియోగించుకోవాల్సింది 953 మంది ఉద్యోగులే. మొత్తం జిల్లాలో 11,940 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అందులో ఈ నెల 5,6 తేదీల్లో 10,987 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో 1,842 మందికి గాను 1,648 మంది, నగరిలో 1,231 మందికి గాను 1,133 మంది, జీడీ నెల్లూరులో 1,528 మంది ఉద్యోగులకు గాను 1,472, చిత్తూరులో 2,977 మందికి 2,573, పూతలపట్టులో 1,627 మందికి 1,538, పలమనేరులో 1,827 మందికి 1,695, కుప్పంలో 908 మంది ఉద్యోగులకు గాను 888 మంది ఓటేసినట్లు అధికారులు వెల్లడించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

DISTANCE EDUCATION
One Sitting/Regular 10th Inter NIOS APOSS Degree, PG SVU Nagarjuna University Guidelines for B.Tech Failed Students NICC, Tirupati, 9392578108, 9182754522.

Real Estate

FLATS FOR SALE
Radhe Shyam Residency, Flat No.124, 3BHK, North Facing, 1st Floor, Karakambadi Road, Tirupati, Cell: 94419 80827.

Wanted

PSSకంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q:10th,డిగ్రీ, PF,ESI రూం సౌకర్యం కలదు. తిరుపతి కాని పెంట్ల, విద్యానికేతన్ ఏరియాలో పనిచేయవలెను. 9000924220.

ప్రముఖ బేకరీలో పనిచేయుటకు Male కౌంటర్ స్టాఫ్ కావలెను. A:30yrs లోపు, Attractive Salary, Contact Cell: 90303 00202.

తిరుపతి పట్టణం నందు గెస్ట్ హౌస్ (Guest House)లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ:12 గంటలు,జీతం:12,000, 9885655505.

ప్రముఖ Govt(R) Co కి మండలాల వారీగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ: 10th–డిగ్రీ, జీ: 22,000-30,000 ట్రైనింగ్ ఇవ్వబడును. Cell: 8008830057

Wanted Bank Part Time Field Verification Executives:Tirupati, Naidupet, Sullurpet, Tada, Gudur. Exp.:Courier, Zomoto, Swiggy Services.Cont: 72886 03402, 79818 01911.

Kapileswar Chits, తిరుపతి బ్రాంచ్ నందు Collection & Marketing Staff కావలెను. Accounts Dept. నందు Lady Staff కావలెను. Experienceబట్టి Sal: 12,000 to 15,000,R.C. Road,Opp.Vinayaka Temple, Tirupati, 0877-2235007, 7702705007.

తిరుపతిలో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ మాస్టర్స్, టిఫిన్ మాస్టర్స్, టీ మాస్టర్స్, మేనేజర్లు, సప్లయర్స్ , క్లీనింగ్ స్టాఫ్ కావలెను. 7093735578.

ప్రముఖ సూపర్ మార్కెట్ కొరకు మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్, ఫ్రాంచైజీస్ కావలెను. వివరములకు సంప్రదించండి: 95025 77480, 91828 72855.

ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 8500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 95028 15217

హస్పిటల్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7993583999

త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. Ph: 9640400073, 9160900024

మీ ప్రాంతంలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. ఎటువంటి రుసుము లేదు. Whatsapp. 7013518449

Wanted Male Course incharges, Marketing Vice Pricipals and Executives, Qualification Any Degree, Salary Upto: 20,000/- Location: Tirupati, Contact: 9248733375

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక

Saptagiri Grameena Bank సప్తగిరి గ్రామీణ బ్యాంక్ सप्तगिरि ग्रामीण बैंक
(Public Sector RRB : Sponsored by Indian Bank)
HEAD OFFICE::CHITTOOR-AP
AUDITED FINANCIAL RESULTS FOR THE YEAR ENDED 31st MARCH 2024
BALANCE SHEET AS ON 31.03.2024 (Amt in 000s)

LIABILITIES	As on 31-03-2024	As on 31-03-2023	Growth
Capital	1,77,705	1,77,705	Gross Profit Rs.607.49 Cr YoY Growth 12.99%
Share Capital Deposits	-	-	
Reserves & surplus	1,75,75,722	1,40,72,687	
Deposits	13,14,60,168	11,93,71,278	
Borrowings	3,51,92,894	3,64,29,838	Net Profit Rs.350.30 Cr YoY Growth 32.68%
Other Liabilities	64,04,295	51,74,695	
TOTAL	19,08,10,784	17,52,26,203	
ASSETS			
Cash and Balances with RBI	39,66,510	33,43,207	Business per Branch Rs.105.97 Cr YoY Growth 12.41%
Balances with Banks and Money at Call & Short Notice	5,81,43,206	7,22,86,243	
Investments	1,39,70,248	1,19,19,994	
Advances (excluding IBPC)	11,00,04,155	8,42,93,360	
Fixed Assets	2,50,143	1,76,621	Business per Employee Rs. 22.08 Cr YoY Growth 1.61%
Other Assets	44,76,522	32,04,778	
TOTAL	19,08,10,784	17,52,26,203	
Contingent Liabilities	23,85,915	2,29,474	

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31.03.2024 (Amt in 000s)

I INCOME			Owned Funds Rs. 1775.34 Cr YoY Growth 24.58%
Interest Earned	1,74,61,356	1,36,52,264	
Other Income	15,61,335	14,05,134	
Provisions Written Back	-	-	
TOTAL	1,90,22,691	1,50,57,398	Deposits Rs. 13146.02 Cr YoY Growth 10.13%
II EXPENDITURE			
Interest Expended	1,10,82,517	80,19,136	
Operating Expenses	18,65,268	16,62,007	Advances Rs. 12816.57 Cr YoY Growth 26.63%
Provisions and Contingencies	12,72,951	18,62,186	
Provision for Investments and Others	-	-	
TOTAL	1,42,20,736	1,15,43,329	
III PROFIT & LOSS			Total Business Rs. 25962.59 Cr YoY Growth 17.70%
Net profit for the year	48,01,955	35,14,069	
Provision for Income Tax	13,74,000	9,52,500	
Deferred Tax Liability/[DTA]	75,080	78,596	
TOTAL	35,03,035	26,40,165	Gross NPA of Total Advances is 0.46% YoY growth 15 bps
IV APPROPRIATIONS			
Transfer to Statutory Reserves	7,00,607	5,28,033	
Transfer to Other Reserves	-	-	
Balance carried over to Balance Sheet	28,02,428	21,12,132	Net NPA 0 %
TOTAL	35,03,035	26,40,165	

Notes: 1. The above financial results have been audited by the statutory central auditors of the bank in line with the guide lines issued by NABARD and are approved by the Board of Directors in their meeting held on 06.05.2024
2. The financial results have been prepared following same accounting polices and practices as those followed in the previous financial year ended 31.03.2023.
3. The financial results have been arrived at, after considering provisions for standard assets, Non performing Assets as per prudential norms issued by RBI and provisions for Gratuity, Leave encashment, depreciation on assets, deferred tax and income tax, pension Fund etc.

CHITTOOR 06.05.2024 | M/s Niranjan & Narayan CHARTERED ACCOUNTANTS | J RAMAKRISHNA Asst. Gen. MANAGER (A & I) | D PRABAHARAN GENERAL MANAGER | A S N PRASAD CHAIRMAN

Net Banking, Mobile Banking & UPI services have been introduced to our Customers during FY 2023-24